31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## జాతీయ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు





**చురకలు విలేఖరి, కరీంనగర్, ఏప్రిల్, 15 :** విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో సీబీఎస్ఇ ఫలితాల్లో సంచలనాత్మక ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయుల సమావేశానికి, విద్యార్థుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లా డారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి -2లో

## జీవన్ రెడ్డికి కాంగ్రెస్

# అనేక అవకాశాలు ఇచ్చింది

- టిడిపి నుంచి వస్తే ఆదరించి 1985లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది
- ఎమ్మెల్యేగా 9 సార్లు పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అనేక అవకాశాలు ఇచ్చిందని, ఆయన టిడిపి నుంచి వస్తే ఆదరించి 1985లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, ఎమ్మెల్యేగా 9 సార్లు పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్రెడ్డి 9 సార్లు కాంగ్రెస్ అవకాశం కల్పిస్తే 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా కూడా కాంగ్రెస్ పార్టీ ఆయనకు అవకాశం కల్పించిందన్నారు. ఎమ్మెల్సీ గా ఒక సారి, ఎంపీగా మరో సారి కాంగ్రెస్ నుంచి ఆయన పోటీ చేశారని, 2023 లో జగిత్యాల ఎమ్మెల్యేగా ఆయన పోటీ చేసి ఓడిపోయారని, రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినప్పుడు ఆయన ఓడిపోయారన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికి తాను ఎంపీ గా పోటీ చేస్తానని పట్టుపట్టి నిజామాబాద్ టికెట్ తీసుకున్నారని, తన సొంత నియోజకవర్గం జగిత్యాలతో పాటు కోరుట్ల లో లక్ష మెజార్టీ తీసుకువచ్చి గెలుస్తానని ఆయన ఆనాడు పార్టీకి చెప్పారని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీగా 1,09,241 ఓట్ల తేడాతో జీవన్ రెడ్డి ఓడిపోయారని, ఆయనకు సొంత నియోజకవర్గం జగిత్యాలలో కేవలం 1847 ఓట్ల ఆధిక్యం మాత్రమే వచ్చిందని గుర్తు చేశారు. జగిత్యాలలో జీవన్ రెడ్డికి 76,145 ఓట్లు వస్తే బీజేపీ అభ్యర్థి అర్వింద్ కు 74,298 ఓట్లు వచ్చాయని, ఎమ్మెల్యేగా ఓడిపోయిన సానుభూతి కూడా సొంత నియోజకవర్గ ప్రజలు ఆయనపైన చూపించలేదన్నారు. కోరుట్లలో 50 వేల మెజార్టీ ఖాయమని జీవన్ రెడ్డి చెప్పిన అక్కడ బీజేపీకి 32952 ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. ఎంపీగా పోటీ చేసిన జీవన్ రెడ్డికి తన సొంత ప్రాంతాల్లో కూడా జనం ఓట్లు వేయలేదని, ఎందుకు ఇలా జరిగిందో జీవన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పీసీసీ అధ్యక్ష పదవి కావాలని జీవన్ రెడ్డి కోరుకున్నారని, కానీ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు అంతా రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నారన్నారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాన్ని అధిష్టానం గౌరవించి పీసీసీ అధ్యక్ష పదవి రేవంత్ రెడ్డి కి ఇచ్చిందని, బిఆర్ఎస్ పైన ఆయన అలుపెరగని పోరాటం చేసి కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని, దీన్ని జీవన్ రెడ్డి సహించకపోతే ఎలా -2లో

## కాంగ్రెస్ పార్టీ రేవంత్

# ప్రైవేట్ లిమిటెడ్‌గా మారింది



**-రేవంత్ రెడ్డి నా గురించి ఆలోచించకు**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15:** కాంగ్రెస్ పార్టీ రేవంత్ ప్రైవేట్ లిమిటెడ్ గా మారిందని, సీఎం రేవంత్ రెడ్డి తన గురించి ఆలోచించవద్దని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తాను ఉండలేకనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని, సీఎం రేవంత్ బ్యాండ్ మేళం బ్యాచ్లో తాను సభ్యుడిగా ఉండలేనన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన గురించి ఆలోచించవద్దని, సీఎం రేవంత్ స్థాయిలో తాను లేనన్నారు. జగిత్యాల కాంగ్రెస్ నాయకులను తన వద్దకు పిలిపించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వారికి ఇప్పుడైనా న్యాయం చేయాలని హితవు పలికారు. తాను నిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరిగే కేసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

## క్రీడలతో యువతలో

# ఐక్యత పెంపొందాలి

**- చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఏప్రిల్, 15:** జగిత్యాల పట్టణంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ నున్న "గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ సీజన్-2" పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత వంటి మంచి లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గంగపుత్ర సంఘం చేపడుతున్న ఈ తరహా క్రీడా కార్యక్రమాలు సమాజంలో సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయని, యువతను సరికొత్త దిశగా నడిపిస్తాయని పేర్కొ న్నారు. అలాగే, పోటీల ప్రారంభోత్స వానికి తనను ఆహ్వానించిన నిర్వాహ కులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించా లని ఆకాంక్షించారు.కౌన్సిలర్లు జుంబర్తి గంగ లక్ష్మి రాజ్ కుమార్, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, కోరే జయ గంగమల్లు, మాజీ కౌన్సిలర్ కుసారి అనిల్, తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరుముళ్ళ పవన్, బట్టు రాకేష్, అడ్వకేట్ పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై... లంచం తీసుకుంటూ..

# ఏసీబీకి పట్టుబడిన మునిసిపల్ ఏఈ

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)

హుజురాబాద్ మునిసిపాలిటీలో అవినీతి పరాకాష్టకు చేరింది. ఓ కాంట్రాక్టర్ చేసిన పనికి ఎంబి రికార్డ్ చేసేందుకు నడి రోడ్డుపై రూ. 50,000 లంచం తీసుకుంటూ మునిసిపల్ ఏ ఈ నూసుం సుధాకర్ రెడ్డి బుధవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. స్థానిక మున్సిపాలిటీలో నటరాజ్ టాకీస్ నుండి పెద్దమోరీ వరకు వర్షపు నీరు వెళ్లేందుకు డ్రైనేజీని నిర్మిస్తున్నారు. ఇటీవలే నిర్మా ణం పూర్తయింది. గుత్తేదారు సంతోష్ తాను చేసిన పనికి సంబంధించి మెజర్మె ంట్ బుక్ లో రికార్డు చేయాలని కోరాడు. ఇందుకు ఏయి సుధాకర్ రెడ్డి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. బస్ డిపో



క్రాస్ రోడ్ వద్ద రోడ్డుపైనే గుత్తేదారు సంతోష్ వద్ద ఏఈ సుధాకర్ రెడ్డి 50 వేలు తీసుకుంటుండగా.. అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ముఖ్య రికార్డులను స్వాదీనం చేసుకున్నారు. మునిసిపాలిటీలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేయని పనులకు బిల్లులు పెడుతున్నారని, అడ్డగోలుగా డబ్బులు దండుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. మున్సిపల్ ఏ ఈ నడిరోడ్డుపై ఏసీబీకి పట్టు పడడం స్థానికంగా సంచలనం సృష్టించింది. దీంతో మునిసిపల్ ఉద్యోగులతో పాటు.. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉలి క్కిపడ్డారు. హుజురాబాద్ లో అన్ని ప్రభు త్వ కార్యాలయాల్లో ఇటీవల అవినీతిపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. డబ్బులు ఇవ్వనిదే ఫైలు కదలడం లేదనే విమర్శలు ఉన్నాయి. కాగా మునిసిపల్ ఏఈ సుధాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసిన ఏసీబీ డిఎస్పీ విజయకుమార్ దర్యాప్తు ప్రారంభించారు. గురువారం అతన్ని రిమాండ్కు తరలించారు. -2లో

## అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్ల స్వాధీనం




**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 15 :** జగిత్యాలలో పలు హోటళ్లలో బుధవారం సివిల్ సప్లై అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వివిధ హోటల్లలో అక్రమంగా వాడుతున్న 24 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా వంట గ్యాస్ అక్రమ వినియోగంపై సివిల్ సప్లై అధికారులు దాడులు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధికారులు తెలిపారు.

## ఘనంగా ఆంజనేయస్వామి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వస్తి పుణ్యావాచనము నవగ్రహారాధన అష్టదిక్పాలక పూజ బ్రహ్మ కలశపూజ స్వామివారికి సింధూర పూజ రుద్రహోనము ఆశీర్వచనము తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాన్ని అర్చకులు గొంగళ్ల ఉమాశంకర్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేఘి నరసయ్య గాజుల దాసు నూకల శ్రీనివాసు వనం రమేష్ గాండ్ల ఆంజనేయులు దంపతులు హోమంలో పాల్గొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు సిరా పులిహోర తీర్థప్రసాదాలు వితరణ చేశారు. స్వామివారిని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ ల ప్రజాప్రతినిధులు నాయకులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## 108 అంబులెన్సును కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డిస్టిక్ మేనేజర్ తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం 108 అంబులెన్సును ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్,రాజన్న సిరిసిల్ల డిస్టిక్ మేనేజర్ అరుణ్ కుమార్‌లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వెహికల్ కండిషన్ ఎమర్జెన్సీ డ్రగ్స్ యూక్యుమెంట్స్, పనితీరును పరిశీలించారు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు గోల్డెన్ అవర్ సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన వైద్యం 24 గంటల సేవలను అందించి హాస్పిటల్లకు షిఫ్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి బి.రాజు, పైలెట్ నీలేష్ 102 కెప్టెన్లు చల్ల మధుసూదన్ రెడ్డి,సాగర్‌లు పాల్గొన్నారు.

### నడిరోడ్డుపై... లంచం తీసుకుంటూ..

# ఏసీబీకి పట్టుబడిన మునిసిపల్ ఏఈ

**మొదటి పేజీ తరువాయి....** ఉన్నట్టు తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా గుత్తేదారు బిల్లు చేయాలని తిరుగుతున్నప్పటికీ ఏఈ డబ్బులు ఇవ్వనిదే బిల్లు రికార్డు చేయనని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. దీంతో గుత్తేదారు సంతోష్ ఏసీబీ ని ఆశ్రయించినట్లు సమాచారం. పక్కా ప్రణాళిక ప్రకారం ఏఈ ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ వ్యవహారంతో మునిసిపల్ ఉద్యోగులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.

అనంతపూర్ నుండి వచ్చి..

మున్సిపల్ ఏఈ గా పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి ది అనంతపూర్ జిల్లా. ఆయన నాన్ లోకల్ కోట కింద ఇక్కడ ఉద్యోగం సంపాదించారు. ఇదిలా ఉంటే ఈ నెల 27 నుండి నెల రోజులపాటు దీర్ఘకాలిక సెలవు పై వెళ్లేందుకు కూడా దరఖాస్తు చేసుకున్నాడు. నేరుగా టీఎస్పీఎస్సీ నిర్వహించిన రాత పరీక్ష రాసి ఏఈగా విధుల్లో చేరాడు. ఇంకా ఇతని ప్రొఫెషనరీ పీరియడ్ కాలం కూడా పూర్తి కాలేదని తెలుస్తోంది. దీర్ఘకాలిక సెలవు పై వెళ్లి ఆంధ్రప్రదేశ్లో గ్రూప్ వన్ ఉద్యోగం కు సన్నద్ధం కావాలని అనుకున్నట్టు తెలుస్తోంది. అవివాహితుడైన సుధాకర్ రెడ్డికి ప్రభుత్వ ఉద్యోగంలో మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ.. అర్ధాంతరంగా ప్రొబేషనరీ పీరియడ్ పూర్తికాకముందే ఏసీబీకి పట్టుబడడం గమనార్హం. అతను డబ్బులు ఇస్తేనే పనిచేసేవాడని లేకుంటే బిల్లులు చేసేందుకు తిరస్కరించేవాడని, అతిగా డబ్బులు సంపాదించాలన్న అత్యాశే అతన్ని దెబ్బతీసిందని పలువురు వ్యాఖ్యానించారు.

ఇందులో ఎవరికి వాటా ఉందో?

హుజురాబాద్ మునిసిపల్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసి రెండు నెలలు గడుస్తోంది. మునిసిపల్ కమిషనర్ తూతూ మంత్రంగా పరిపాలన నిర్వహిస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున ఏ ఈ డబ్బులు డిమాండ్ చేస్తుంటే కార్యాలయ హెడ్ గా ఉన్న కమిషనర్ ఏం చేస్తున్నట్టు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏఈ తీసుకునే డబ్బుల్లో.. బుధవారం అతను తీసుకున్న 50 వేలల్లో.. ఇతరులకు కూడా వాటా ఉంటుందని పలువురు వాదిస్తున్నారు. మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు ఇతర మున్సిపాలిటీల్లో రూ.20 నుండి రూ.30 లక్షలు ఖర్చుకాక హుజురాబాద్ లో మాత్రం రూ.65 లక్షలు ఖర్చు చేసినట్టు లెక్కలు చూపినట్టు తెలుస్తోంది. దీనిపై కూడా సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కమిషనర్ పూర్తిగా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని అతని వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు. మున్సిపల్ కార్యవర్గం వచ్చి రెండు నెలలు గడిచినప్పటికీ ఇప్పటికీ పాలన గాడిలో పడడం లేదు. ఇప్పటికైనా మునిసిపల్ కార్యవర్గం కళ్ళు తెరచి మున్సిపల్ కార్యాలయ అవినీతిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు

**మొదటి పేజీ తరువాయి...**
ప్రణాళికలతో అత్యుత్తమ బోధన సిబ్బందితో బోధన అందిస్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు ప్రకటించినటువంటి సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ కి చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. 103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. సానిక-494, ఆదిత్య-492, ఎం.శ్రీహిత, ఏ.హర్ష ఢ ఏ.శ్రీనిత 490 మార్కులు, కే.ఓం కార్తికేయ, కె.అస్మిత ఢ కే.అభిజ్ఞ 488 మార్కులు, ఏ.స్వరవిస్మృతి 487 మార్కులు, ఎం.శ్రీగౌరీ 486 మార్కులు, కె.వర్ధిని 485 మార్కులు, ఉదయశ్రీ ఢ వి. అభిరామ్ - 484, కే.మోక్ష్, జి. సాయి సుశేన్ ఈ ప్రమేష్ రెడ్డి -483 మార్కులు సాధించారని మరియు విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. మ. ప్రారంభించిన నాటినుండి అల్ఫోర్స్ సీబీఎస్ఇ పై చేయి సాధిస్తుందని మరి గాయు ఘనవిజయాలను సాధించుటకై తోడ్పాటు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో మెరిసినటువంటి విద్యార్థులందరికీ అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేసి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

### జీవన్ రెడ్డికి కాంగ్రెస్

## అనేక అవకాశాలు ఇచ్చింది

**మొదటి పేజీ తరువాయి...**
అని ప్రశ్నించారు. బిఆర్ఎస్లో గెలిచిన ఎమ్మెల్యేను కాంగ్రెస్ లోకి ఎలా తీసుకుంటారని జీవన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, ఆయన కూడా గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారే నని గుర్తు చేశారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన ఎన్టీఆర్‌ను ద్రోహం చేసి నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపిన చరిత్రను కూడా తాము బయటకు తీయగల మన్నారు.

# పోషణ పక్వాడ పై అవగాహనా

**జగిత్యాల/ బీర్పూర్ ఏప్రిల్ 15 (చురకలు ):** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం, చిత్రవేణి గూడెం అంగన్వాడి సెంటర్స్ లో బుధవారం ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శైలజ అధ్యక్షతన ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ ప్రకారము పుట్టినప్పటి నుండి నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క అభివృద్ధి మైలురాళ్లను చేరుకోవడానికి మరియు అభివృద్ధి మైలురాళ్లను పిల్లలు చేరుకున్నారా,లేదా అనే విషయాలను ఏ విధంగా గుర్తించాలనో తల్లిదండ్రులకు మరియు సంరక్షణకులకు సూపర్వైజర్ శైలజ అవగాహన కల్పించడం జరిగింది . మరియు ఆరు నెలలు నిండిన పాపకు అన్నప్రాసన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి, పంచాయతీ సెక్రెటరీ లివింగ్ కుమార్ , ప్రైమరీ స్కూల్ టీచర్ ప్రకాష్



, వార్డ్ మెంబర్స్ లక్ష్మణ్, గణేష్ జ్యోతి ప్రమీల లు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, సీతుబాయ్ హనుమక్క మరియ తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఏప్రిల్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా గురువారం మండల స్థాయిసమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములను చేయడం,స్థానిక సమస్యలు,అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం,ట్రాఫిక్ నియమాలు రోడ్డుభద్రత పై ప్రజలకు అవగా హన కల్పించి లక్ష్యసాధన




దిశగాచర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు.సమావేశంలో సంబంధిత మండల,జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతి నిధులు,ప్రముఖులు, యువజన సంఘాలు,రైతుసంఘాలు, ఎంజీవోలు పాల్గొంటారు.ప్రస్తుత ప్రభుత్వ పథకాలు రైతు భరోసా, ఇంది రమ్మ ఇల్లు, మహాలక్ష్మీ, గృహజ్యోతి,సన్న వరిబోనస్, చేయుత పెన్షన్, కళ్యాణలక్ష్మీ , షాదిముభారక్, మహిళశక్తి బ్యాంకు లింకేజ్, వడ్డీలేని ఋణాలు,ఇందిరమ్మ చీరలు,కొత్త రేషన్ కార్డులు,రాబోయే పథకాలు అల్పాహార పథకం,కుటుంబ జీవిత బీమా, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు వాహనాలు,పంటల మార్పిడి, సేంద్రియ ఎరువులు పథకాలపై చర్చించి చర్యలు తీసుకో నున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈసమావేశం నిర్వహించడం జరుగుతుందని అధికారులు సకాలంలో సమావేశనికి హాజరు కావాలని కోరారు.

# సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ 26వ వార్డ్ కౌన్సిలర్ : అన్నం లావణ్య అనిల్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 15 :** మహిళలు గర్భిణీలు కిశోర బాలికలు చిన్నారులు పోషకాలు ఉన్న సమతుల్య ఆహారం తీసుకున్నప్పుడే భవిష్యత్తులో రోగాలు దరి చేరవని కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ 26వ వార్డ్ కౌన్సిలర్ అన్నం లావణ్య అనిల్ పేర్కొన్నారు.పోషణ పక్వాడ



కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుట్ల పట్టణంలోని 26వ వార్డు వినోబా రోడ్ అంగన్‌వాడీ కేంద్రంలో పాలిచ్చే తల్లులు మహిళలకు శిశు పోషణ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రిజిస్టర్లలో నమోదు చేస్తున్నామని కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వ హించి తగు జాగ్రత్తలు సూచిస్తున్నామని చెప్పారు గర్భిణీలు బాలింతలు కౌమార దశలోని బాలికలు ప్రభుత్వం అందించే పోషకాహార సప్లిమెంట్లను సద్వినియోగం చేసు కోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు వాణి శారదల తో పాటు వార్డు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజక్కపల్లెలో అంగన్వాడీ పోషణ్ పక్వాడా

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలను చిన్నప్పటి నుండే విలువలతో పెంచి, ఉత్తమ విద్యను అందించాలనిసూచించారు. పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు పిల్లలకు జంక్ ఫుడ్ వినియోగం తగ్గించి పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా పెంచాలన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. సెక్టార్ ఐసిడీఎస్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ, ఆరు సంవత్స రాల లోపు పిల్లల మెదడు సుమారు 80 శాతం వరకు అభివృద్ధి చెందు తుందని, ఈ కీలక దశలో పిల్లలకు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం అందించడం అత్యంత అవసరమని తెలిపారు. సరైన సమయంలో పిల్లల వయసుకు తగిన బరువు, ఎత్తు పెరుగుదల, నడవడం,



మాట్లాడడం, పరుగెత్తడం వంటి అభివృద్ధి మైలురాళ్లు సాధిస్తున్నారా లేదా అనే విషయాలను తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రవంతి, గ్రామ పాలక మండలి సభ్యులు బోడకుంటి తిరుపతి, బొడ్డు రమేష్, బోడకుంటి పోచయ్య, కొల్లూరి జితేందర్ , అంగన్వాడి టీచర్ దోరిశెట్టి తిరుమల, ప్రైమరీ స్కూల్ ఎచ్ఎం గంగరాజు, పిల్లల తల్లిదండ్రు లు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరాదరిస్తున్న కూతురుపై తండ్రి ఫిర్యాదు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 15:** తన కూతురు మాధవి జగిత్యాల జంబిగద్దె వద్ద ఉన్న కోట్ల విలువైన తన ఆస్తిని గిఫ్ట్ డీడ్ చేయించు కొని పోషించడం లేదంటూ అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేసి తన పేరిట మార్పించాలని రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లింగారావు( 80)అనే వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి



జగిత్యాల ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోట వసంత కు ఫిర్యాదు చేశారు. సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో ఆయన విలేకరులకు తన గోడు వినిపించారు.తనకు సంబందించిన ఆస్తి గిఫ్ట్ డీడ్ చేయించుకొని ప్రతి నెల పోషణ, వైద్యఖర్చులు ఇవ్వకపోవడంతో వృద్ధుల మైన తల్లి దండ్రులము పలు ఆర్థిక, శా రీరక ఇబ్బందులు పడుతున్నామని అట్టి గిఫ్ట్ డీడ్ రద్దు చేసి తిరిగి నా పేరిట మార్పించి తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు,న్యాయవాది హరి అశోక్ కుమార్,వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు ఎం.డి. యాకూబ్ ,ప్రకాష్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో టీబి నిర్ధారణ క్యాంప్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డాక్టర్ ఎల్ వనజ ఆధ్వర్యంలో టిబి క్యాంప్ (ఎసియఫ్) నిర్వహించారు.క్షయ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తెలిపారు.ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా డిజిటల్ మొబైల్ ఎక్స్ రేమిషన్ సహాయంతో 78మందికి పరీక్షలు నిర్వహించారు.దగ్గు,జ్వరం,బరువు తగ్గడం ఆకలి లేకపోవడం వంటి టీబీ అనుమానిత లక్షణాలు కలిగిన రోగులను తేమడ పరీక్షలు,ఎక్రే పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి,ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్,నాయకులు నేమురి సత్యనారాయణ,సిబ్బంది ఎస్‌టియస్ ఆంజనేయులు ,రేడియోగ్రఫరూ వికాస్,డిపియం హరీష్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మెక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,కోరుట్ల నియెజికవర్గ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొనుగోలు కేంద్రంను పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియత్వరగా పూర్తి చెయ్యాలని,రైతులకు ఇబ్బంది కలుగకుండా కొనుగోలు వేగవంతం చేసి,తుకం వేసిన సంచులు గోదంకు తరలించేలా చుడలని సంబంధిత అధికారులకు సుచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షుడు బుస రాజేష్,ఎలిసే రాజు,గుడ ఐలాపూర్ భూమారెడ్డి,గూడ రాజారెడ్డి,పిట్టల వంశీ,కళ్లెం సత్య రెడ్డి,రెబ్బాటి శేఖర్, తిమ్మని రాములు,వాల్గొట్ నరేష్ ,బజ్జి సంజీవ్,కనుక జగన్ రైతులు పాల్గొన్నారు.

# ర్యాంకులకు పేదరికం అడ్డుకాదు

**-ఎర్దండి మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజశేఖర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (15) :** చదవాలనే పట్టుదలతో కష్టపడి చదివి ర్యాంక్ లు సాందిచటం పెదరికం కు అడ్డుకాదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం ఎర్దండి మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజశేఖర్ అన్నారు. బుధవారం గ్రామనికిచెందిన ఉప్పరి పావని ప్రభుత్వ కళశాలలో ఎంపిసి మొదటి సంవత్సరం లో 470 కిగాను 467మార్కులు సాధించి స్టేట్ రెండవ ర్యాంక్ పొంది రాబోవు తరానికి ఆదర్శంగా నిలిచినందుకు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా శేఖర్ మాట్లాడుతూ సాధించాలనే తపనతో కార్పొరేట్ సంస్థలలో లక్షలు,లక్షలు గుమ్మరించడం అవసరంలేదని, సరైనప్రణాళికతో చదివితే ప్రభుత్వకళాశాలలే మేలని నిరూపించిన పావని ఆదర్శం అన్నారు.ఇంతటి పేరుతెచ్చిన పావని సహకరించిన తల్లితండ్రులకు,గురువులకు కృతజ్ఞతలు తెలుపారు.ఈ కార్యక్రమంలో రమణ,రవి,రాజు,అరుణ్,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**-17 ఏప్రిల్‌న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన**
**-జిల్లా జేఏసీ చైర్మన్ నాగేందర్ రెడ్డి**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, 17 ఏప్రిల్‌న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతామని,జిల్లా జేఏసీ చైర్మన్ నాగేందర్ తెలిపారు.రాష్ట్ర జేఏసీ సూచనల మేరకు బుధవారం టీజీ ఈజేఏసి జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఉద్యోగ,గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్స్ మరియు క్లాస్ ఫోర్, ఔట్సోర్సింగ్ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు,జిల్లా నాయకులు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల,ఉపాధ్యాయుల,కార్మిక & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్రకమిటీ విస్తృతస్థాయి కార్యనిర్వాహక సమావేశంలో తీసుకున్న తీర్మానాల మేరకు,టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు...రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయుటలో భాగంగా...ఈ నెల 17న శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట,డివిజన్ మరియు అన్ని మండల కేంద్రాలలో టీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా పక్షాన భోజన విరామ సమయంలో జేఏసీ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టుగా తెలిపారు. టీజీఈజేఏస్ నాయకులు ప్రధానంగా నాలుగు కీలక డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.పిఆర్సి కమిటీ ఏర్పాటు అయ్యి దాదాపు 30 నెలలు పూర్తయిన నేపథ్యంలో, నివేదికను వెంటనే తెప్పించి,జూన్ 2లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సుమారు రూ. 13,000 కోట్ల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంగా విడుదల చేసి, ప్రతినెల రిటైర్ అవుతున్న ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్యకార్డుల విధివిధానాలను రూపొందించి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఒపీఎస్)ను పునరుద్ధరించాలని, ఇవి కాకుండా,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని టీజీఈజేఏసీ నాయకులు కోరారు.ఈ సమావేశంలో వీరితోపాటు టీజీఈజేఏసీ జిల్లా కో చైర్మన్లు ఎండి.వకీల్, మామిడి రమేష్, ఊకంటి అమరేందర్ రెడ్డి, పీఆర్టీయు యాల్ల అమరనాథ్ రెడ్డి, ఎస్టీయు భైరం హరికిరణ్, టీఆర్టీఎఫ్ తుంగూరి సురేష్, డీటీఏఫ్ ఎన్నం రాంరెడ్డి, వివిధ సంఘాల జిల్లా నాయకులు సాహెద్ బాబు, గుర్రం శ్రీనివాస్ గౌడ్, హన్మంత రెడ్డి, చంద్ర శేఖర్, సుగుణాకర్, రాజశేఖర్, మధుకర్, హఫీజ్, శ్రీనివాస్, అరుణ, మధుసూదన్, మల్లయ్య, నగేష్, అక్షయ్, సుజాత లక్ష్మి, మాధవి, రహీం, గణేష్, సత్తయ్య, గంగాధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అరైవ్.. అలైవ్ కార్యక్రమంపై అవగాహన




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** జగిత్యాల పట్టణంలోని జ్యోతిహై స్కూల్ ఐఐటీ అకాడమీలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి బుధవారం “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సుప్రియ 1,ఎంవీఐ ప్రమీల,ఐఆర్డీఏ అనిల్ కుమార్ లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత,రోడ్డు భద్రతా చర్యలు మరియు బాధ్యతాయుత ప్రవర్తన గురించి వివరించారు.ముఖ్యంగా హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ వినియోగం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం , పాదచారుల భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేసి, వాహన దారులు వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలనే సందేశాన్ని అందించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు మరియు రోడ్డు భద్రతపై అవగాహనను అభివృద్ధి చేయడానికి వ్యాస రచన పోటీలు నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలు వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రోడ్డు భద్రతపై మంచి అవగాహన పొందడంతో పాటు, బాధ్యతాయుత పౌరులుగా మారేందుకు ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసిఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలి

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** ఈ నెల 20న జరిగే కేసిఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసిఆర్ బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభను ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించే వేదికగా మార్చాలని తెలిపారు. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో చేరబోతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తూ 1 విస్తృత ప్రచారం చేయాలని, యువతను పెద్ద ఎత్తున సభకు తీసుకురావాలని నాయకులు కోరారు. సభ విజయవంతం కోసం మండల, గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో పని చేయాలని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలిపారు. కార్యకర్తలంతా ఐక్యతతో కృషి చేసి సభను ఘన విజయంగా నిలపాలని, కార్యక్రమం నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. సభను చారిత్రాత్మక విజయంగా నిలిపి పార్టీకి మరింత బలం చేకూర్చాలని ఆకాంక్షించారు.

## పోచమ్మ గుడి దారికి రూ.18 లక్షలు అందజేసిన పొనుగోటి



**చురకలు విలేకరి,ఎండపల్లి,ఏప్రిల్ 15 :** ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) బుధవారం రోజున వారి నివాసంలో గ్రామంలోని పోచమ్మ గుడి దారి ఏర్పాటుకు సుమారు రూ.18 లక్షల చెక్కును భూమి యజమాని సుంకిశాల శ్రీనివాస్ రావు కు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు,పి ఎస్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## చిన్న చెరువులో పశువుల కాపరి మృతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,ఏప్రిల్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావు పేట గ్రామానికి చెందిన అంకతి పెద్దకోటయ్య65 అనునతడు మంగళవారం పశువులు మేపడానికి కప్పరావుపేట శివారు చిన్నచెరువు వద్దకువెళ్ళాడు. పశువులు చెరువు మధ్య గడ్డపై పచ్చిక మేయడానికి వెళ్లగా సాయంత్రం తిరుగు ప్రయాణంలో పశువులను తరలించేందుకు చెరులోకి దిగగా లోతుగా ఉన్న నీటిలో తుంగతట్టు కొని ప్రమాద వశాత్తు నీటిలోమునిగి మృతి చెందినట్లు బావిస్తున్నారు.సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికివెళ్లి శవాన్ని బయటకు తీయించి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించి మృతుని కుమారుడు అంకతి రవి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## వెల్గటూర్ మండలంలో అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ లో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ బి, రాజాగౌడ్ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసి బిల్లులు పొందాలని సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం,పారిశుద్యం,పలు అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పై నిరంతరం పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు.అదనపు కలెక్టర్‌ను కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించారు.ఈ సమావేశములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కుమార్, మండల పంచాయతీ అధికారి కృపాకర్, ఏఈపిఆర్ రాజు, ఏఈఎంబి సాయికుమార్, ఏపీఓ అనిల్ కుమార్, పంచాయతీ కార్య దర్శులుపాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయండి

**-ఎన్నారై లండన్‌లో ఉన్న హుజురాబాద్ వాసి అబ్దుల్ జాఫర్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 15 :** హుజురాబాద్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని చారిత్రక హుజురాబాద్ చరిత్రను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని హుజురాబాద్ పూర్వ విద్యార్థి, ఎన్నారై, లండన్ నివాసి అబ్దుల్ జాఫర్ డిమాండ్ చేశారు. జాఫర్ గత 15ఏళ్లుగా లండన్ లో ఉంటున్నారు.ఆయన ఎన్నో చిత్రాలలో నటించారు.ఎంతోమంది బాలీవుడ్ నటులతో,క్రికెటర్లతో జాఫర్కు సంబంధాలు ఉన్నాయి.హోటల్ మేనేజ్మెంట్ రంగంలోనూ ఆయన పేరు



ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు.లండన్ కేంద్రంగా నిర్మిస్తున్న చిత్రాల్లో నటుడిగా కథానాయకుడిగా అతనికి మంచి పేరు ఉంది.సోమవారం ఆయన మీడియాకు ప్రెస్‌నోట్‌తో పాటు మాట్లాడిన వీడియో ను విడుదల చేశారు.డంపింగ్ యార్డ్ తో భయంకరమైన కాలుష్యం వెలువడుతుందని,ప్రజలు,చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని,జల కాలుష్యం పెరుగుతుందని పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని ఆక్సిజన్ తీసుకునే పరిస్థితి కూడా ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హుజురాబాద్ ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా డంపింగ్‌యార్డ్ వద్దని ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. ఐకాసా నేతలను ఆయన అభినందించారు.అన్ని రాజకీయ పార్టీలు ఐక్యం కావాలని జాఫర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రజల ఉద్యమాన్ని గుర్తించి వెంటనే దిగి రావాలని డంపింగ్‌యార్డ్ రద్దు చేయాలని ఆయన కోరారు.దీన్ని రాజకీయ సమస్యగా కాకుండా ప్రజల సమస్యగా చూడాలని కోరారు. హుజురాబాద్ తమ మాతృభూమి అని ఇన్నాళ్లు కాకతీయ కాలువతో పచ్చని పంట పొలాలతో కాలుష్యరహిత సుందర పట్టణంగా హుజురాబాద్ ఉందని గుర్తు చేశారు. అలాంటి హుజురాబాద్ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజలందరిపై ఉందన్నారు.హుజురాబాద్ నాడు దేశానికి ప్రధానమంత్రిని అందించిందని,ఎంతోమంది శాస్త్రవేత్తలను విద్యావేత్తలను గొప్ప వ్యక్తులను అందించిందని గుర్తు చేశారు.నేడు హుజురాబాద్ అంటేనే డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం గుర్తుకు రావడం బాధను కలిగిస్తోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే దిగిరావాలని, లండన్‌లో..ఇతర దేశాల్లో ఉన్న హుజురాబాద్ ప్రాంత వాసులు ఎన్నారైలు డంపింగ్ యార్డ్‌పై ఆందోళన చెందుతున్నారని,వారంతా రైతు కుటుంబాలకు చెందిన వారేనని ఆయన అన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 15 :** వీణవంక మండలం ఘన్ముక్ల మోడల్ స్కూల్లో రోడ్డు భద్రత పై బుధవారం 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ఆర్రైవ్,అలైవ్ కార్యక్రమంలో 6 నుండి 8వ తరగతి విద్యార్థులతో రోడ్డు భద్రత నియమాలు పాటించాల్సిందిగా వారి తల్లి తండ్రులకు పోస్ట్ కార్డులపైన వ్రాయించి పోస్ట్ చేయడం జరిగిందనీ ఎస్ఐ తిరుపతి తెలిపారు. మండల కేంద్రంలో రోడ్ సేఫ్టీ వాహనాదారులతో ప్రజలతో




ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శోభారాణి పాల్గొని మాట్లాడుతూ..రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ను విధిగా ధరించాలని వాహనదారుల సూచించారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రభుత్వానిబంధనలను పాటిస్తూ వాహనాలు డ్రైవ్ చేయాలని కోరారు. యాక్సిడెంట్ జరిగితే సంఘటన స్థలంలో ప్రమాదం జరిగిన వ్యక్తినీ కాపాడే విధంగా చొరవ చూపాలని, గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తీసుకెళ్తే ప్రాణాలు కాపాడిన వారు అయితారని సూచించారు. వారికి ప్రభుత్వం నుండి 25 వేల రూపాయల నగదు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మొయిజ్ బెగ్,విద్యార్థులు, వాహనదారు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై సిరిసిల్లలో ప్రతిజ్ఞ

**-రవాణా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 15 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రవాణా శాఖ, పోలీస్ వారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ బుధవారం చేయడం జరిగింది.జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల ను అరికట్టవచన్నారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారి కుటుంబాలు ఇబ్బంది పడతాయని తెలిపారు. ట్రాఫిక్ నింబంధనలు ఉన్నది అందరి రక్షణ కోసమే అని, ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్



బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయ రక్షణార్థం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనాలు నడిపే సమయాల్లో మొబైల్ ఫోన్ వడాద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నామని ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రవాణా శాఖ, పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.సురక్షితంగా చేసే ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలు పాటించాల న్నారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు.కార్యక్రమం లో ఆర్ టీ ఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, డీఎస్పీ నాగేంద్ర చారి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్‌వర్మ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.రహదారి భద్రత వారోత్సవాలు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి బస్టాండులో ప్రైవేటు హైస్కూల్ ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాలు బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్రచారి ఎల్లారెడ్డిపేట సీఐ పో వెంకటేష్ ఎస్ఐ రాహుల్ రెడ్డి ఆ ప్రైవేట్‌స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారుఈ సందర్భంగా డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ రహదారి భద్రత పాటించి ప్రతి ఒక్కరూ ఇంటికి క్షేమంగా చేరుకోవాలని భార్యా పిల్లలను కుటుంబ జీవనాన్ని సాగించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## దుడ్డెపై చిరుత దాడి

**-భయాందోళనలో పోతిరెడ్డిపల్లె గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డి పల్లె గ్రామంలో చిరుత దుడ్డె పై దాడి చేసి చంపి తిన్న ఘటన మంగళవారం రాత్రి జరిగింది దీంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.పోతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బుడిగే జంగాల కులానికి చెందిన సదుల పూర్ణ అటవీ శివారు ప్రాంతంలో నివసిస్తుంది.తమ గుడిసెల వద్ద గేదె, దూడను కట్టేయగా తెల్లవారుజామున లేచి చూసేసరికి దుడ్డెను చిరుత చంపి పొట్ట భాగం పూర్తిగా తినివేసి ఉందని,దానిని చూసి ఆ కుటుంబం బోరున విలపించింది.అదేవిధంగా చిరుత కలకలంతో గ్రామంలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.వెంటనే అటవీశాఖ అదికారులు సిబ్బంది చిరుత ను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పి నాగేంద్రచారి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్రచారి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో సిఐ ఓ వెంకటేష్ ఎస్సై రాహుల్ రెడ్డి ఎల్లారెడ్డిపేట ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కట్టేల బాలయ్య అధ్యక్షులు కొత్తపెల్లి బాలరాజు.ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్.పెంటం ప్రవీణ్. గన్నగోని అంజయ్య.కట్టెల బాబు తుపాకుల ప్రవీణ్ బస్వాపురం బాలయ్య దేవానందం.నవాబ్.అజముద్దీన్.సాయి ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండల డిప్యూటీ తహసీల్దారుగా గుగ్గిళ్ళ వేణు బుధవారం బాధ్యతలు స్వీకరించారు, సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సెక్షన్లో పని చేసిన ఆయనను ఎల్లారెడ్డిపేట డిప్యూటీ తాసిల్దార్‌గా బదిలీ చేస్తూ ఇక్కడ డిప్యూటీ తహసిల్దారుగా పనిచేసిన మురళీకృష్ణను తంగళ్ళపల్లి డిప్యూటీ తాసిల్దార్‌గా బదిలీ చేశారు, ఈ సందర్భంగా తిమ్మాపూర్ సింగిల్‌విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తిశర్మ జిల్లా కాంగ్రెస్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి మర్యాద పూర్వకంగా డిప్యూటీ తాసిల్దార్ వెణును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# హిందూ సమాజ సంఘటితమే దేశ అభ్యున్నతికి మార్గం

**-కామారెడ్డి విరాట్ హిందూ పరివార్ అధ్యక్షులు డాక్టర్ యజ్ఞం పవన్‌కుమార్ శర్మ జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షులు గాజుల రవీందర్**

**-శ్రీవిష్ణుసహస్రనామాలు,శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** హిందూ సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని కామారెడ్డి విరాట్ హిందూపరివార్ అధ్యక్షులు డాక్టర్ యజ్ఞం పవన్‌కుమార్‌శర్మ జాతీయ సాహిత్య పరిషత్‌జిల్లా అధ్యక్షులు గాజుల రవీందర్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని హేమాద్రి ఫంక్షన్ హాలులో మంగళవారం విరాట్ హిందూ సమ్మేళన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.మొదట శ్రీ విష్ణుసహస్రనామాలు శ్రీహనుమాన్ చాలీసా పారాయణం గావించారు, సమాజసేవ,ఐక్యత,సహాయక భావన వంటి అంశాలను ప్రధానంగా ఉంచుకుని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు.సమాజంలోని ఆర్థిక, విద్యా,వైద్య,వంటి పలురంగాల్లో సేవలను అందిస్తూ ఆర్ఎస్ఎస్ నిరంతర కృషి చేస్తోందని పేర్కొన్నారు. స్వార్థా న్ని వదిలి ధర్మం,సమాజ రక్షణ కోసం పనిచేయడం ప్రతీ హిందువు ధర్మమని చెప్పారు.దేశంలో కొన్ని ప్రాంతాల్లో హిం దువులపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయని,హిందువులను విడదీసే ప్రయత్నాలు,మత మార్పిడి చర్యలు,యువతను వ్యసనాలకు దారి తీసే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.యూనివర్సిటీలు,విద్యాసంస్థల్లో హిందూసంస్కృతిని దూరం చేసేందేందు కు జరుగుతున్న ప్రచారాన్ని ఎదు ర్కొనేందుకు సమాజం ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందువుల జనాభా తగ్గుతున్న నేపథ్యంలో సమాజరక్షణ కోసం భవిష్యత్ తరాలను బలపరిచే దిశగా ప్రతీ కుటుంబం బాధ్యత వహించాలని సూ చించారు.ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచా రాన్ని ఖండించాలని సమాజ బలోపేతం కోసం అందరు కలిసి ముందుకు రావాలన్నారు.విరాట్ హిందూ సమ్మేళనం కోసం ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సంఘటిత శక్తిని ప్రదర్శించాలని కోరారు.వచ్చే 25 సంవత్సరాల్లో భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపడం లక్ష్యంగా సంఘం పని చేస్తోందని,ప్రతి గ్రామంలో ఒక గంట అయిన శాఖ కార్యకలాపాలకు సమాయాన్ని కేటాయించాలని వారు సూచించారు,వేదికపై బ్రహ్మశ్రీ రాచర్ల రఘుశర్మ మహిళావాక్త కొండవాణి నర్సయ్య సర్పంచ్‌లు ఇల్లందుల గీతాంజలి రెడ్డి,కొండ రమేష్ గౌడ్ నాగెల్లి వెంకటరెడ్డి అందె సుభాష్ కళ్యూరి బాపురెడ్డి ఆర్ఎస్ఎస్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేశారు.

# ముజాహిద్ హుస్సేన్‌కు సన్మానం



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 15 :** బుధవారం రోజు హుజరాబాద్ పట్టణంలో జామే మజీద్ ఆవరణలో మజీద్ కమిటీ లో జరిగిన సమావేశంలో తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో డిప్యూటీ స్టేట్ టాక్స్ అధికారి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్‌ను గజిటెడ్ హోదా పొందిన సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్‌కు హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్‌జామే మజీద్ కమిటీ నాయకులు మహమ్మద్ హబీబ్ మహమ్మద్ రఫీక్ మున్ను మొహమ్మద్ ఇర్ఫాన్ మహమ్మద్ అజ్మతుల్లా ముజాహిద్ మహమ్మద్ ఫయాజ్ మహమ్మద్ హర్షత్ మహమ్మద్ అబ్దుల్ జమీల్ మహమ్మద్ యాసిన్ ఖాన్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ జామి మజీద్ ఇమామ్ మహమ్మద్ షాకీర్ నాయబ్ ఇమామ్ మొహమ్మద్ అబ్దుల్ ఫహీమ్ ఖలీద్ ఖాజా అలీ అహ్మద్ మహమ్మద్ అఫ్జల్ మొహమ్మద్ అబ్జాద్ అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న డిప్యూటీ స్టేట్ టాక్స్ అధికారులైన ఏ సి టిఓ 537 మందికి గజిటెడ్ హోదా కొరకు పది సంవత్సరాలు పోరాటం చేసి ఏసిటిఓలకు గెజిటెడ్ హోదా దక్కడానికి కృషిచేసిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు భారీ ఎత్తున పుష్పగుచ్చాలతో శాలువాలతో జామి మస్జిద్ కమిటీ నాయకులందరూ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా సన్మానం చేసినారు.

# నల్లమాస్క్‌లతో ఆర్టిజన్,అన్మాన్‌ల నిరసన

**-ఎనిదవ రోజు కొనసాగుతున్న సమ్మె**

**-సమ్మె శిభిరం ప్రమాదంలో గాయపడ్డ,మృతుల చిత్రాల ప్రదర్శన**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (15) :** విద్యుత్‌శాఖలో అర్టిజన్, అన్మాన్‌గా విధులు నిర్వహిస్తున్న తమకు విధ్యుత్ శాఖ లో ఒకే సంస్థ ఒకే రూలు విధానం అమలుకోసం టివి ఎఈ జెఎసి జగిత్యాల జిల్లా ఇచ్చిన పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఎనిదవ రోజుకు చెరింది.బుధవారం మెట్ పల్లి డివిజన్ లోసమ్మెలో భాగంగా కార్మికులు నల్లటి మాస్కులతో మౌన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా సమ్మె శిబిరం లో ఇప్పటివరకు జరిగిన ప్రమాద చిత్రమాలిక దృశ్యల ఫ్లెక్సీ లను ఎర్పాటు చేసుకున్నరు.ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెలోకు రావడం జరిగిందిమని, ప్రధాన సంఘాలైన, ట్రేడ్ యూనియన్ల మద్దతు పూర్తిస్థాయిలో మా కార్మికుల పక్షాన ఉన్నాయని.తీర్చలేని కోరికలు అడగడం లేదని.ఒకే సంస్థ ఒకే రూలు ఉండాలనేదే మా ప్రధమనమైన డిమాండ్,ప్రభుత్వం స్పందించకుంటే, ఉద్యమం తీవ్ర రూపంలో ఉద్యమాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు.




మాకు కష్టానికి తగ్గఫలితం ఉండాలన్నదే మా దేయంగా ముందుకు వెళుతున్నామన్నారు.మమ్ములను టర్మినేషన్ బెదిరింపులకు లోను చేయకుండా ,మా సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించాలన్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్ కాశెట్టి రాంబాబు,డివిజన్ అడ్వైజర్ తేలు పరమేశ్వర్,పాలడుగు రాజు, డివిజన్ చైర్మన్ సామల కోటేశ్వర్, డివిజన్ కో చైర్మన్ పిట్టల మహేష్, డివిజన్ కోకన్వీనర్ పాలడుగు రాజేందర్,డివిజన్ అన్మాన్ శ్రీకాంత్, రాజశేఖర్,గణేష్,శరణ్య,రాధా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్‌గా ఎంపిక కావడం పూర్వజన్మ సుకృతం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 15 :** శ్రీ ఆదివారహ స్వామి పుణ్యక్షేత్రం ఆలయ కమిటీ డైరెక్టర్గా నాకు పదవి రావడం పూర్వజన్మ సుకృతమని డైరెక్టర్‌గా ఎంపికైన తీగల రాజయ్య అన్నారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తీగల రాజయ్య గౌడ్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి కమిటీ డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబుకు,రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌కు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్‌కు తీగల రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు.రాజయ్య నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సుందిళ్లలో వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ ఏప్రిల్ 15 :** రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో బేగంపేట పిహెచ్సి వారు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో పలువురికి బిపి, మధుమేహం,క్యాన్సర్,టీబి,వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే ఎండ తీవ్రత ఉండడం వల్ల ఎండా సమయంలో బయటికి వెళ్ళకూడదని ఎంఎల్ హెచ్పి రూప ప్రజలకు వివరించారు.ఎండలో తిరిగి వచ్చిన వెంటనే శీతల పానీయాలు తీసుకోరాదని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో గ్రామ కార్యదర్శి రమేష్,ఎన్సిడి ఉమా, స్టాఫ్ నర్స్ స్వరూప ఆశా వర్కర్లు కే రాజేశ్వరి కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న గందె వెంకటేశ్వర్లు

**-గుమస్తా కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ/పరకాల ఏప్రిల్ 15 :** కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ అండగా నిలుస్తూ పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు తన ఉదారతను చాటుకున్నారు. తమ వద్ద గుమస్తాగా పనిచేస్తున్న వ్యక్తి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు తక్షణమే స్పందించి పెద్ద మనసుతో ఆదుకున్నారు. బాధిత కుటుంబం పరకాలలోని ఒక ఫర్టిలైజర్ షాపులో గుమస్తాగా పనిచేస్తున్న సాధు గౌతమ్ తండ్రి సాదు రాములు ఇటీవల మరణించారు.ఆర్థిక తోడ్పాటు లేక తండ్రి మరణంతో గౌతమ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న యజమాని గందె వెంకటేశ్వర్లు, మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనం కింద రూ. 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) నగదును అందజేశారు.సామాజిక బాధ్యతగా భావించాలి. ఈ సందర్భంగా గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. “తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు మనకు తోచిన సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత” అని పేర్కొన్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు గౌతమ్, స్థానికులు వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన ఈ సాయం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తూకం మరిచారు

**-మాజీ పిఎసిఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 15 :** మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తుకం మరిచారని మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ చిట్టాపూర్ నేరెళ్ల మోహన్ రెడ్డి జిల్లా మార్క్ ఫెడ్ ఎండికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలో కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతులు గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్న వారిని పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు. మార్క్ ఫెడ్ ఎండి కి మక్కల తూకం వెంటనే ప్రారంభించాలని వినతిపత్రం అందజేయడంతో సానుకూలంగా స్పందించరనీ గురువారం రోజున మార్కెట్ లో తూకం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. దాదాపు నెల రోజులుగా మక్కలు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందుల గురయ్యారని, రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం దృష్టి సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మోహన్ రెడ్డి. సురుకంటి అంజిరెడ్డి. రోద్ద మహేష్ యాదవ్. మోహన్ రెడ్డి. హనుమాన్లు. లింగంపల్లి వంశీ. సంజీవరెడ్డి. గంగారెడ్డి. లింగంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

**-"అరైవ్..అలైవ్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విస్తృత రోడ్డు భద్రత అవగాహన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :**

చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అలవరచుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చనే లక్ష్యంతో "అరైవ్..అలైవ్" కార్యక్రమం ద్వారా బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ × ఆదేశాల మేరకు మూడవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు "డియర్ పేరెంట్స్, ప్లీజ్ బై ఏ హెల్మెట్ ఫర్ మీ అండ్ మామ్" అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని సూచించారు. విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, స్కూల్కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకుని జాగ్రత్తగా దాటడం, స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని, హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగం వంటి అలవాట్లు నిత్య జీవితంలో పాటించాలని సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 15 :** మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో రాయికల్ పట్టణంలోని శ్రీ సత్య ఆసుపత్రి డాక్టర్ లు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 150 మందికి రక్త పరీక్షలతో పాటు, షుగర్, బీపీ, గుండెకు సంబంధించి రకరకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఉదయ్ కుమార్, డా. శ్వేతా, సర్పంచ్ తిట్ల లహరి, రాజేష్, గనవేని మల్లేష్, బైర ఎల్లయ్య బషీర్, కత్తి నరేష్, తిప్పనవేని సుధాకర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ చైర్పర్సన్కు శుభాకాంక్షల వెల్లువ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం ప్రవీణ్, సవాన్, జావిద్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** స్థానిక భారత్ సురక్ష సమితి కార్యాలయం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో విద్యానగర్లోని ఎడ్ల అంగడి లో గల రామాలయంలో నిర్వహించబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశమంతటా హిందువులను సంఘటితం చేయటానికి హిందూ సమ్మేళనాలు నిర్వహించబడుతున్నాయని దానిలో భాగంగా జగిత్యాల పట్టణంలోని 12 బస్తీలలో ఈ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని, హిందువులు తమ తమ బస్తీలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు అలాగే 18వ తేదీన ఎడ్ల అంగడిలోనీ రామాలయంలో నిర్వహించే బోయే హిందూ సమ్మేళనానికి అధిక సంఖ్యలో హిందువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు నరేందుల శ్రీనివాస్ ఇల్లెందుల పురుషోత్తం బొందుకూరి శ్రీనివాస్ సిరిపురం గంగారాం దొనకంటి రాజేశ్వరరావు కొత్తకొండ భాశెట్టి దుబ్బ రాజం తదితరులు పాల్గొన్నారు.

# 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




**-ఓమినీ మినీ వ్యాన్ స్వాధీనం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన వానరాసి కనకయ్య, తండ్రి మల్లయ్య, వయస్సు 39 సంవత్సరాలు, కులం బేడ బుడగ జంగం, అనునతుడు తన ఒమినీ మినీ వ్యాన్ లో ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా తరలిస్తుండగా గొల్లపల్లి బస్ స్టాప్ వద్ద పట్టుకొని అందాద 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం, దాదాపు విలువ 7,000 వరకు ఉండును, గల వాటిని సీజ్ చేసి, నిందితున్ని ఓమినీ మినీ వ్యాన్ యుక్తంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో

# అజీజ్ భాయ్కి సత్కారం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** సిద్దిపేట జిల్లా కేంద్రం లోని నర్సాపూర్ 2వ వార్డులో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన రాజ్యాంగ పుస్తకము, అశోక్ స్థూపాలుప్రత్యేకఆకర్షణగా నిలిచాయి. అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన కాంట్రాక్టర్ షేక్ అజీజ్ హసన్ బాయిని సిద్దిపేటలోని అంబేద్కర్ సంఘాల ప్రతినిధులతో కలిసి దేశపతి శ్రీనివాస్లుఘనంగా సన్మానించారు.



# శ్రీఆది వరహాస్వామి ఆలయ- చైర్మన్‌గా ముస్త్యాల దామోదర్..?

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఏప్రిల్ 15 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహస్వామి దేవస్థానం నూతన కమిటీ పాలక వర్గం ఎట్టకేలకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.దేవాదాయ శాఖ కార్యాలయం నుండి 14 మంది సభ్యులను డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. వీరితో పాటు ఆలయ అర్చకులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా కొనసాగుతారు. మొత్తం 15 మందితో దేవాదాయ శాఖ కమిటీ కొనసాగుతుంది.నూతన పాలక వర్గం సభ్యులు అందరూ ప్రత్యేక



సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ ను ఎన్నుకోవడం జరుగుతుంది.కమాన్ పూర్ దేవాదాయ శాఖ జారీ చేసిన డైరెక్టర్లలో ముస్త్యాల దామోదర్ ఆలయ చైర్మన్ గా ఎంపిక కావడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది.డైరెక్టర్ల



జాబితాలో... ముస్త్యాల దామోదర్(జూలపల్లి),. తాళ్ల భాగ్యశ్రీ (రొంపి కుంట), సాగి శ్రీనివాస్ రావు (నాగారం), మల్యాల మల్లేష్ (కమాన్ పూర్), పిల్లి రాజు పిల్లి పల్లె ( కమాన్ పూర్),బూస శ్రీనివాస్( కమాన్ పూర్), తీగల రాజయ్య (ములకలపల్లి), చాట్ల రాయమల్లు (కమాన్ పూర్),కొంతం శ్రీనివాస్ (కమాన్ పూర్), గాజుల శ్రీనివాస్ (గుండారం),కుందారపు శంకర్ (రొంపి కుంట), తిమ్మరాజు గిరిజ --సంతోష్ కుమార్ (కమాన్ పూర్),అనవేన శ్యామల(జూలపల్లి),బొజ్జ సతీష్ (జూలపల్లి), కలకుంట్ల వరప్రసాద చార్యులు - (ఎక్స్ అఫీషియో సభ్యులు) నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం.

# సిడిఎంఏ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** జగిత్యాల పట్టణ మున్సిపల్ అభివృధి విషయంలో సిడిఎంఏ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీదేవిని బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూఐడిఎఫ్ ఫండ్స్ విధి విధానాలు, జాప్యాలు గురించి, జగిత్యాల మున్సిపల్ లో సిబ్బంది కోరత ఉందని తెలపగా సానుకూలంగా స్పందించిన శ్రీదేవి త్వరలోనే సమస్యల కి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జగిత్యాలలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాల గురించి కూడా చర్చించి, జగిత్యాల లో వివిధ అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరగా వెంటనే స్పందించిన సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, సీఎం రేవంత్ తొందర్లోనే జగిత్యాల నియోజకవర్గానికి వస్తానని తెలిపారని, వీటికి సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ సిడిఎంఏ శ్రీదేవిలకు జగిత్యాల నియోజకవర్గ ప్రజల పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

# మరణించినా ఆమె చూపు సజీవం

## - తల్లి నేత్రాలను దానం చేసిన కుటుంబం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** తల్లి మరణం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చినా... ఆమె చూపును ఇతరులకు అందించాలనే ఉన్నత భావంతో ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు.పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పరిధిలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన గోషిక పోషమ్మ (75) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ బుధవారం



కన్నుమూశారు.తల్లిని కోల్పోయిన బాధలోనూ ఆమెనేత్రాలను దానం చేయాలని నిర్ణయించిన కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పార్థీవ దేహాన్ని ఇంటికి తరలించిన అనంతరం,సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో, అన్నపూర్ణ కాలనీలోని వారి నివాసంలో మృతురాలి కార్నియాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంది.పోషమ్మ నేత్రదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు కొడుకులు మల్లేష్-లక్ష్మీ,శంకరయ్య-లావణ్య, శ్రీనివాస్-అఖిల,కూతురు, అల్లుళ్లు రాయనర్సు-ఎల్లయ్య, పెద్దిరాజు-చంద్రయ్య, బుచ్చమ్మ-నారాయణ, మల్లమ్మ-రామచందర్‌ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్,కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్,మారెల్లి రాజిరెడ్డి,లగిశెట్టి చంద్రమౌళి,భీష్మాచారి,వాసు,వెల్ది కవిత అనంతరాములు,దేవి లక్ష్మీనర్సయ్య, గోలివాడ చంద్రకళ,తాడబోయిన రామన్న, శశికళ, రఘురామ్ అభినందించారు. అలాగే లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, రాజేందర్, వెనిగోపాల్ త్రివేది తదితరులు కుటుంబ సభ్యుల మానవతా దృక్పథాన్ని కొనియాడారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** అగ్నిమాపక వారోత్సవాల లో బాగంగా బుధవారం తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ప్రజలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు బస్ స్టాండ్ ప్రాంతాలు ఇతర ప్రజా రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్స్ నిర్వహించారు.ఫైర్ సేఫ్టీ పాంప్లెట్లు, బ్రోచర్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా అగ్నిమాపకశాఖ అధికారులు ప్రజలకు అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలు,ఫైర్ ఎక్విప్మెంట్ వినియోగం, ఎమర్జెన్సీ నంబర్ల ప్రాముఖ్యత గురించి తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద సుమారు 400 మంది ప్రజలు, టవర్ సర్కిల్ వద్ద సుమారు 200 మంది ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్స్‌లో సంబంధిత బస్ స్టాండ్ ల డిపో మేనేజర్‌తో పాటు జిల్లా అగ్నిమాపక అధికారి వై. సైదులు, జగిత్యాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ. కృష్ణకాంత్,సిబ్బంది ఎల్ఎల్ఎఫ్ కె. రవీందర్,జి.మధు,ఎఫ్ఎప్టిలు ఎ.మల్లేశం,బి.ప్రణయ్ కుమార్,బి. వెంకటేశ్వర్లు,ఎఫ్ఎఫ్‌లు ఎం.కార్తీక్, ఎం.రాజేందర్,హెచ్ జి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నూతనముగా ఎన్నికైన కార్పొరేటర్లు కౌన్సిలర్లను సన్మానించిన కొండా దేవయ్య



**చురకలు ప్రతినిధి వేములవాడ, ఏప్రిల్,15 :** వేములవాడ పట్టణం లోని మున్నూరు కాపు సత్రములో బుధవారం రోజున మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కరీంనగర్ కార్పొరేషన్‌లో గెలుపొందిన మున్నూరుకాపు కార్పొరేటర్లను సిరిసిల్ల మున్సిపల్‌లో గెలుపొందిన మున్నూరుకాపు కౌన్సిలర్లకు మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు జిల్లాఅధ్యక్షులు బొప్ప దేవయ్య గెలుపొందిన సభ్యులకు జిల్లాకార్యవర్గ సభ్యులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జాతీయ నాయకులు చిలుక రమేశ్ వేములవాడ మున్నూరుకాపు పట్టణ అధ్య క్షులు కోయినేని బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య సత్రం ట్రస్ట్ ఉపాధ్యక్షులు వరాల దేవయ్య మెంబెర్స్ మారం కుమార్ నర్సయ్య సోమి నేని మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు నామాల పోచెట్టి, ప్రచారకార్యదర్శి బండారి బాల్ రెడ్డి కోశాధికారి తడకల దేవరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు మాచర్ల హరీష్ తదితరులు పాలుగోన్నారు.



# పోషణ పక్వాడపై అవగాహనా



## -ఘనంగా అన్నప్రాసన

**చురకలు విలేకరి,జగిత్యాల/ బీర్పూర్ ఏప్రిల్ 15 :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం, చిత్రవేణి గూడెం అంగన్వాడి సెంటర్స్ లో బుధవారం ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శైలజ అధ్యక్షతన ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ ప్రకారము పుట్టినప్పటి నుండి నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క అభివృద్ధి మైలురాళ్లను చేరుకోవడానికి మరియు అభివృద్ధి మైలురాళ్లను పిల్లలు చేరుకున్నారా,లేదా అనే విషయాలను ఏ విధంగా గుర్తించాలనో తల్లిదండ్రులకు మరియు సంరక్షణకులకు సూపర్వైజర్ శైలజ అవగాహన కల్పించడం జరిగింది.మరియు ఆరు నెలలు నిండిన పాపకు అన్నప్రాసన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి, పంచాయతీ సెక్రెటరీ లివింగ్ కుమార్ , ప్రైమరీ స్కూల్ టీచర్ ప్రకాష్ , వార్డ్ మెంబర్స్ లక్ష్మణ్, గణేష్ జ్యోతి ప్రమీల లు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, సీతుబాయ్ హనుమక్క మరియ తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.